
ఆంధ్రజ్యోతి
రంజాన్ వేళలు | ఇఫ్తార్: 6.36 | సహర్: 4.50 (గురువారం)



నల్లగొండ

5

మంగళవారం 9 ఏప్రిల్ 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ : 18004251442

యాదాద్రి : 1800 425 7106

సూర్యాపేట : 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.178	258	294
సూర్యాపేట	రూ.180	260	300
నల్లగొండ	రూ.180	260	294

ఉష్ణోగ్రత గరిష్ఠం 40.0 | కనిష్ఠం 24.4

ఆశల వసంతం

క్రోధినామ సంవత్సరంపై ఊహాగానాలు



క్రోధినామ సంవత్సరం కలిసిరావాలన్న ఆశలో రైతాంగం ఉగాదికి స్వాగతం పలుకుతోంది. ఉమ్మడి జిల్లాలో గడచిన శోభకృత్‌నామ సంవత్సరం రైతాంగానికి చేదుజ్ఞాపకాలే మిగిల్చింది. వానాకాలం, యాసంగి సీజన్లలో భూగర్భజలాలు అడుగంటడంతో పాటు నాగార్జునసాగర్‌కింద నీటివిడుదల లేక పంటలు ఎండిపోయి రైతాంగం నష్టపోయింది. పండ్ల తోటల రైతులు సైతం నీరందక అవస్థలు పడ్డారు. ఈ క్రోధినామ సంవత్సరంలో వర్షాలు పడి, పంటలు పండి కష్టాలు తీరుతాయని రైతులు ఆశిస్తున్నారు. వ్యవసాయరంగానికి ఈ ఏడాది అనుకూలంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నారు. పాడి, పంట బాగుంటేనే చేతినిండా పని లభిస్తుందని, తద్వారా తమకు ఉపాధి లభిస్తుందని రైతుకూలీలు ఆశిస్తున్నారు.


నోటిఫికేషన్లపై నిరుద్యోగుల ఆశలు



క్రోధి నామ సంవత్సరం ఉద్యోగనామ సంవత్సరంగా నిలవాలని నిరుద్యోగులు, విద్యార్థులు ఆశిస్తున్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రభుత్వాలు ప్రకటించడంతో ఎన్నికల కోడ్ ముగిశాక భారీగా నోటిఫికేషన్లు ఉంటాయని భావిస్తున్నారు. ఈ ఏడాది ఉద్యోగాలు సాధించడం ద్వారా తమ జీవితాల్లో కొత్త ఉగాది మొదలవ్వాలని, అందుకు క్రోధినామ సంవత్సరం వేదిక అవ్వాలని కోరుకుంటున్నారు.

వ్యాపారంలో వృద్ధి కలుగుతుందనే ఆశ

ఈ ఏడాది వ్యాపార, వాణిజ్య, వర్తక రంగాల్లో వృద్ధి కలుగుతుందనే ఆశ ఆయా రంగాల వారిలో నెలకొంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు వృద్ధి సాధిస్తే వ్యాపార, వాణిజ్య రంగాలూ పురోగమిస్తాయని నిపుణులు చెబుతున్నారు. నూతన ఏడాది అన్నిరంగాల తోడ్పాడుతో వ్యాపార రంగమూ వృద్ధి చెందుతుందని ఆశిస్తున్నారు. అదేవిధంగా సమవాటా దక్కాలని, ఉద్యోగ నియామకాల్లో, రాజకీయ రంగంలో మెరుగైన అవకాశాలు ఈ ఏడాది లభించడం ద్వారా మహిళాసాధికారతకు మరింత తోడ్పాటు అందుతుందని మహిళలు ఆశిస్తున్నారు. ప్రభుత్వాలు మహిళా సాధికారతకు తోడ్పడేలా పథకాలు మరింత వేగంగా అమలు చేస్తాయని, తద్వారా మహిళాశక్తి మరింత బలపడుతుందని ఆశిస్తున్నారు.



కొత్త ఆశలు, ఆకాంక్షలతో తెలుగు నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికేందుకు అంతా సిద్ధమవుతున్నారు. క్రోధి నామ సంవత్సర వేడుకలకు ఉమ్మడి జిల్లా ముస్తాబవుతోంది. ఉగాది పండుగలో ప్రాముఖ్యంగా ఉండే పచ్చడి షడ్రుచుల సమ్మేళనం. అన్ని అనుభవాల సారంగా ఉండే జీవితం ఈ ఏడాదిలో ఏఏ రుచులను ఆస్వాదించాల్సి వస్తుందోనన్న ఆలోచనలో అన్ని వర్గాలు ఉన్నాయి. రైతులు, కార్మికులు, రాజకీయనాయకు లు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, మహిళలు, నిరుద్యోగులు, విద్యార్థులు ఈ క్రోధినామ సంవత్సరానికి ఎన్నోఆశలతో స్వాగతం పలుకుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ

ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో..

ఈ తెలుగు సంవత్సరంలో తమకు అనుకూలమైన ఫలితాలు వస్తాయని ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆశిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలు ముగిశాక అటు కేంద్రంలో ఏర్పడే ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటారని భావిస్తున్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతనసవరణ నిర్ణయం ఉంటుందని, పెండింగ్ బిల్లులు చెల్లిస్తారని ఆశిస్తున్నారు. బదిలీలు,పదోన్నతులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నారు.



ఎలా ఉంటుందోననే అంచనాల్లో రాజకీయనేతలు



గడచిన శోభకృత్‌నామ సంవత్సరం రాజకీయరంగాల వారికి మిశ్రమ ఫలితాల్ని అందించింది. కీలకమైన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పరాజయం పాలైతే, కాంగ్రెస్ గద్దెనెక్కింది. క్రోధి నామసంవత్సర ఆరంభంలోనే లోక్‌సభ ఎన్నికలు జరుగుతుండడంతో ఏపార్టీకి ఈ ఏడాది తీపి కబురు వస్తుందో, ఏపార్టీకి చేదు రుచి దక్కుతుందో వేచిచూడాల్సి ఉంది. ఈ కొత్త ఏడాదిలో ప్రజలతో అవమానాలు, మన్ననలు ఎంతెంత అని రాశి ఫలాలను పరిశీలించుకుంటున్నారు.

మోత్కూరులో 'ఉగాది' ప్రత్యేకం



మోత్కూరు: ఉగాది వేడుకలకు మోత్కూరు పట్టణం ప్రత్యేకం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వినూత్న రీతిలో పండుగను జరుపుతారు. పండుగ రోజు గ్రామదేవతలకు చలిబోనం సమర్పణ, ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లు, వాహనాలు తిప్పడం ఇక్కడి ప్రత్యేకత. రాష్ట్రవ్యాప్తంగా ఆషాడం, శ్రావణ మాసాల్లో గ్రామ దేవతలకు బోనాలు సమర్పిస్తారు. మోత్కూరు పట్టణానికి తూర్పున, పడమర ముత్యాలమ్మ తల్లి గ్రామదేవతలు వెలిశారు. వారికి ఆలయాలు ఉన్నాయి. మోత్కూరులో అటు శ్రావణంలోనూ ఇటు ఉగాది రోజున గ్రామ దేవతలు ముత్యాలమ్మలకు బోనాలు సమర్పిస్తారు. దసరా, సంక్రాంతి పండుగలకు వచ్చినట్టుగానే ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారంతా ఈ పండుగకు పట్టణానికి చేరుకుంటారు. రైతులు తమ ఎడ్లను, బండ్లను, వాహనదారులు తమ వాహనాలను శుభ్రంగా కడిగి రంగులు, వేపమండలు, మామిడి తోరణాలతో అలంకరిస్తారు. పట్టణానికి తూర్పున ఉన్న ముత్యాలమ్మ తల్లి ఆలయం చుటూ ఎడ్ల బండ్లు, వాహనాలు తిప్పేంత స్థలం లేక పోవడంతో ఆలయానికి సమీపాన ఉన్న ఉన్నత పాఠశాల ఆవరణకు మహిళలు బోనాలతో చేరుకుంటారు. ఎడ్లబండ్లు, వాహనాలు అక్కడకు తీసుకెళ్లి పోటీలో పాల్గొన్నట్టుగా బోనాల చుట్టూ ప్రదక్షణగా తిప్పుతారు. ఆ తర్వాత పడమర ఉన్న ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లి అక్కడా ప్రదక్షిణగా పరుగులు పెట్టిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉగాది రోజు మాంసం ముట్టరు. కాని మోత్కూరులో ముత్యాలమ్మకు గొర్రెలు, మేకలు, కోళ్ల బలిఇస్తారు. ఉగాది పచ్చడితో పాటు తీపి వంటకాలతో పాటు మాంసాదులతో విందులు చేసుకుంటారు. పూర్వం రోజుల్లో గ్రామంలో చాలా మందికి అమ్మవారు పోసి బాధపడుతుండగా గ్రామపెద్దలు ఉగాది రోజు చలిబోనం నైవేద్యం సమర్పిస్తామని, ఎడ్లబండ్లు తిప్పుతామని గ్రామ దేవతకు మొక్కుకోగా తగ్గిపోయిందని చెబుతారు. అప్పటి నుంచి ఉగాది రోజున బోనాలు చేయడం, ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించడం ఇక్కడ సంప్రదాయంగా వస్తోంది. వందేళ్లకు పైగా ఈ సంప్రదాయం కొనసాగుతోంది. సాయంత్రం శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు.

హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దాసరి హరిచందన

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 8 : కేంద్ర ఎన్నికల సంఘం 85 ఏళ్లు నిండిన వృద్ధులకు, దివ్యాంగులకు హోం ఓటింగ్ అవకాశాన్ని కల్పించిందని, అందుకోసం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు. దివ్యాంగులు సాక్ష్యం యాప్ ద్వారా, అలాగే ఫారం 12-డీలో హోమ్ ఓటింగ్‌కి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం ఆమె కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశమందిరంలో దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్లను ఉద్దేశించి ఓటు హక్కు ప్రాధాన్యంపై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఓటు వేయడంతో పాటు, ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ ఓటు వేసేలా చైతన్యం చేయాలన్నారు. ట్రాన్స్‌జెండర్లు ఓటు వేయడమే కాకుండా, ఓటింగ్‌పై అవగాహన కల్పించేలా కృషి చేయాలన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రానికి రాలేని స్థితిలో ఉన్న దివ్యాంగులకు మాత్రమే హోం ఓటింగ్ సదుపాయాన్ని కల్పిస్తారన్నారు. తక్కిన దివ్యాంగులు అందరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, ఈ పోలింగ్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది సైతం దివ్యాంగులే ఉంటారని తెలిపారు. సమావేశంలో జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, ఐసీడీఎస్ పీడీ సక్కుబాయి, ట్రాన్స్‌జెండర్స్ నాయకురాలు నందిని పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్ గొంగిడికి జాతీయస్థాయి ఉత్తమ అవార్డు

నల్లగొండ, ఏప్రిల్ 8: ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్, రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్‌చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి సహకార రంగంలో చేసిన కృషికి గాను జాతీయ ఉత్తమ అవార్డు లభించింది. సోమవారం డిల్లీలో ఇంటలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు అందించిన ఉత్తమ సేవలకు గాను ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడానికి సహకరించిన పాలక వర్గానికి, రైతులకు, పీఏసీఎస్ చైర్మన్లకు, అధికారులకు, ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో బ్యాంకును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు.



అవార్డుఅందుకుంటున్న మహేందర్‌రెడ్డి

ఆర్థిక నేరగాళ్లను కాపాడుతున్న బీజేపీ

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8: దేశ సంపదను లూటీ చేసిన ఆర్థిక నేరగాళ్లను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాపాడుతోందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి ఆరోపించారు. పదేళ్ల బీజేపీ పాలనలో అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. సోమవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వీరారెడ్డి మా ట్లాడారు. బీజేపీ హయాంలో జరిగిన అవినీతిని ప్రశ్నించిన నాయకులు, ప్రతిపక్షాల గొంతు నొక్కేసే దురాచారానికి ఆ పార్టీ నేతలు దిగజారారని ఆరోపించారు. 306 ఎంపీలపై నేరారోపణలు ఉండటం శోచనీయమన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే బీజేపీకి పడుతుందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి,అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని అన్నారు.రాష్ట్రాన్ని ఆర్థికంగా దివా ళాతీయించిన బీఆర్ఎస్ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించుకోవాల్సిన అవసరాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యు డు శ్రీరామోజు వెంకటేశ్వర్లు, మండల కా ర్యదర్శి చెర్కు పెద్దులు, చింతపల్లి బయ్యన్న, కొప్పు శ్రవణ్, మంద గోపాలు, యాదగిరిరెడ్డి, నాగరాజు, మహమూద్ అలి, అర్థం శ్రీనివాస్ బొల్లెద్దు సైదులు, లింగారెడ్డి పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న వీరారెడ్డి

సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలి: ఎస్పీ

నల్లగొండ టౌన్, ఏప్రిల్ 8 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎవరైనా రూ. 50 వేలకు పైగా సామాగ్రి కొనుగోలు చేసి ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతానికి తీసుకెళ్లాల్సి వస్తే సరైన ఆధారాలు వెంట ఉంచుకోవాలని ఎస్పీ చందనాదీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా ఓటర్లను ప్రభావితం చేసే నగదు, మద్యం, గోల్డ్ ఇతర వస్తువులు సరఫరా కాకుండా నిఘా పెడుతూ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా ప్రజలు ఎవరైనా శుభకార్యాలకు కావాల్సిన గోల్డ్, ఇతర రూ.50 వేలకు మించి ఉన్న సామాగ్రిని తీసుకొని వెళ్లేప్పుడు సరైన ఆధారాలు సంబంధిత పత్రాలు వెంట ఉంచుకొని తనిఖీ చేసే అధికారులకు చూపించాలని సూచించారు. లేకుంటే సీజ్ చేయబడతాయన్నారు. వస్తువుల కొనుగోలు రశీదులు, ఇతర బిల్లులు వెంట ఉంటే ఇబ్బందులు రావన్నారు.

వ్యవసాయ భూముల్లో డిజిటల్ సర్వే



- పైలట్ ప్రాజెక్టుగా ఉమ్మడి జిల్లాలో రెండు మండలాలు ఎంపిక
- పంటలు, రైతుల వివరాలు అన్ని ఆన్‌లైన్‌లో నమోదు
- శాటిలైట్ ద్వారా పంటల ఫొటోల సేకరణ
- త్వరలో ఉమ్మడి జిల్లాల్లోని అన్నిమండలాల్లో సర్వే
- సాంకేతికమైన సర్వేతో ప్రణాళికలు తయారు

నల్లగొండ, ఏప్రిల్ 8 : పంటల విస్తీర్ణంతో పాటు ఉత్పత్తిని అంచనా వేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా డిజిటల్ క్రాప్ సర్వే విధానాన్ని తీసుకువచ్చాయి. పంటలను వివరాలను పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించడంతో పైలట్ ప్రాజెక్టుగా కొన్ని మండలాలను ఎంపిక చేశారు. గత వానాకాలంతో పాటు ప్రస్తుతం యాసంగి సీజన్‌లో వ్యవసాయశాఖ అధికారులు డిజిటల్ సర్వే చేశారు. ఈ ప్రక్రియ దాదాపు పూర్తి కావొస్తోంది. ప్రతీ సీజన్‌లో రైతు తన భూమిలో విత్తిన పంట డేటాను సేకరించడానికి జీపీఎస్‌ను ఎనేబుల్ మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తారు. రైతుల సంక్షేమం కోసం గ్రామస్థాయిలో సమగ్ర డేటాను సేకరించడం వల్ల భవిష్యత్‌లో పంటల ప్రణాళికను, అవసరాలను గుర్తిస్తారు. మ్యానువల్ విధానం వల్ల పెద్దగా ఫలితాలు రాకపోవడంతో డిజిటల్ విధానం ద్వారా సర్వే చేపట్టారు. మొబైల్ అప్లికేషన్ రూపంలో డిజిటల్ డేటా సేకరణ వ్యవస్థను ఏర్పాటుచేశారు. సాంకేతికతను ఉపయోగించడంతో ప్రస్తుతం ఉత్పత్తిని గుర్తిస్తారు. డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా గ్రామం పేరు, సంవత్సరం, సీజన్, రైతుల పేర్లు, పంటల పేరు, పంట రకం, విత్తిన పంటలు సహా పూర్తి సమాచారం అందులో రికార్డు అవుతుంది. పంటల ఫొటోల జియోట్యాగ్, పంట విత్తిన పొలం, సరిహద్దుల జియోట్యాగ్, నీటి వనరులు, అన్ని వివరాలు అందులో నమోదవుతాయి. వానాకాలంతో పాటు ఈ యాసంగి సీజన్‌లోకు సంబంధించిన పైలట్ డిజిటల్ క్రాప్ సర్వేను చేపట్టారు.

డిజిటల్ సర్వేతో ప్రయోజనం

డిజిటల్ సర్వేతో ఎంతో ప్రయోజనం ఉంటుంది. ప్రతీ గ్రామంలో ఎంత భూమి ఉంది, ఏ పంటలు వేశారు, రైతుల పేరు, వివరాలు అన్ని నమోదవుతాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పైలట్‌ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండలాల్లో సర్వే చేపట్టాం. సర్వే పూర్తయ్యింది. శాటిలైట్ వి ధానంలో ఆన్‌లైన్ ద్వారా పూర్తి వివరాలను పొందుపర్చడం వల్ల వ్యవసాయ రంగానికి సంబంధించి ప్రణాళికలను రూపొందించడం జరుగుతుంది.

-పి.శ్రవణ్‌కుమార్, జేడీఏ నల్లగొండ

నల్లగొండ, యాదాద్రి జిల్లాల్లో

రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ సర్వే కోసం పైలట్ ప్రాజెక్టుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు జిల్లాలను ఎంపిక చేసింది. నల్లగొండ, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో ఎంపిక చేసిన రెండు మండలాల్లో ఈ సర్వేను చేపట్టారు. నల్లగొండ జిల్లాలోని వేములపల్లి మండలం రావులపెంట గ్రామంతో పాటు, శెట్టిపాలెం, వేములపల్లి వ్యవసాయ క్లస్టర్లలోని అన్ని గ్రామాల్లో డిజిటల్ సర్వే చేపట్టారు. ఈ మండలంలోని మూడు గ్రామాల్లో 21,410ఎకరాలను సర్వే చేయగా ఇప్పటివరకు 98.74శాతం సర్వే పూర్తయ్యింది. యాదాద్రిభువనగిరి జిల్లాలో బీబీనగర్ మండలం బ్రాహ్మణపల్లి, రాయరావుపేట, వెంకిర్యాల క్లస్టర్ పరిధిలోని గ్రామాల్లో డిజిటల్ సర్వే ద్వారా 21,226ఎకరాల్లో సర్వే చేశారు.

ఇప్పటివరకు 79.46శాతం సర్వే పూర్తయ్యింది. పైలట్ ప్రాజెక్టుగా ఈ మండలాల్లో సర్వే పూర్తి చేసిన అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రాబోయే సీజన్‌లో పూర్తిస్థాయిలో అన్ని మండలాల్లో సర్వే చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. డిజిటల్ సర్వే ప్రాతిపదికన వ్యవసాయ రంగానికి మంచి రోజులు తీసుకురావడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికను సిద్ధం చేస్తున్నాయి.

సర్వే ప్రాతిపదికన ప్రణాళికలు

డిజిటల్ సర్వే ప్రాతిపదికన వానాకాలం, యాసంగి సీజన్లలో పంటల ప్రణాళికలను రూపొందించనున్నారు. డిజిటల్ సర్వేతో ప్రతీ ఎకరాలో ఏ పంట వేశారు, నీటి వనరులు ఏ విధంగా ఉన్నాయి అనేది గుర్తిస్తారు. రైతుల పూర్తి సమాచారం ఆన్‌లైన్‌లో పొందుపరుస్తారు. గతంలో వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లో తిరగడం లేదంటే గ్రామపంచాయతీల వద్ద సమావేశాలు ఏర్పాటు చేసి వివరాలు సేకరించే వారు. అయితే దీంతో పెద్దగా ప్రయోజనం లేదు. డిజిటల్ సర్వే ద్వారా శాటిలైట్ ఫొటోలతో జియోట్యాగ్ చేసి ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయనున్నారు. ఈ సర్వే ఆధారంగా విత్తనాలు, ఎరువులు ఏ మేరకు అవసరమవుతాయి, వచ్చే దిగుబడి ఆధారంగా ఉత్పత్తుల కొనుగోళ్లు ఏవిధంగా చేయాలనే దానిపై అధికారులు ఓ అంచానాకు వస్తారు. డిజిటల్ పంటల సర్వే అనేది వ్యవసాయ రంగంలో తీసుకరావాల్సిన గుణాత్మకమైన మార్పులకు అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం కోసం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. దీంతో పాటు రాష్ట్రంలో రైతుభరోసా వంటి పథకానికి కూడా ఈ డిజిటల్ సర్వే ఉపయోగపడనుంది. పంటలు సాగు చేసే భూములకే రైతుభరోసా అమలు చేయాలన్నా ప్రభుత్వ నిర్ణయం ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చేపట్టిన సర్వేతో పథకాన్ని పకడ్బందీగా అమలు చేసే అవకాశం ఉంటుందని ప్రభుత్వం సైతం ఒక అంచనాకు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే మరో రెండు సీజన్లు అంటే వచ్చే వానాకాలం సీజన్‌తో పాటు ఆ తరువాత యాసంగి సీజన్‌లో పూర్తిస్థాయిలో సర్వే చేపడితేనే ఈ ప్రయోజనాలు చేకూరే అందుకు వీలుంటుంది.



రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు



పెద్దసూరారంలో రికార్డులను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో నాగిరెడ్డి

నల్లగొండ రూరల్ / కనగల్, ఏప్రిల్ 8 : ధాన్యం కొనుగోలు చేయడంలో రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని ఐకేపీ నిర్వాహకులను నల్లగొండ డీఆర్‌డీవో నాగిరెడ్డి హెచ్చరించారు. సోమవారం మండలంలోని చిన్న సూరారం, పెద్దసూరారం గ్రామాల్లో ఏర్పా టు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు రికార్డులు, తూకం వేసిన బస్తాలు, ట్యాబ్ ఎంట్రీలను పరిశీలించారు. అనంతరం రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు 17శాతం మించకుండా ధాన్యాన్ని తీసుకరావాలని,అదేవిధంగా ముందుగా ఓటీపీ నమోదు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలన్నారు. రైతులకు కావాల్సిన సౌకర్యాలకు లోటు రాకుండా చూడాలని, కొనుగోళ్లు జరిపే క్రమంలో రైతులకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట డీపీఎం రామలింగ య్యఏపీఎం వినోద, సీసీ గీతనర్సింహ, అంజయ్య, శారద, సెంటర్ నిర్వాహకులు, సం ఘం బంధం కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా కనగల్ మండలంలోని పర్వతగిరిలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీవో నాగిరెడ్డి పరిశీలించారు. కొ నుగోళ్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. సందర్భంగా నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు జరపాలన్నారు. రైతులకు మంచినీ టివసతిని కేంద్రంవద్ద కల్పించాలన్నారు.కార్యక్రమంలో ఏపీఎం హరి, సీసీ పాల్గొన్నారు.

చెర్వుగట్టుపై ఘనంగా లక్ష పుష్పార్చన

భారీగా తరలివచ్చిన భక్తులు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8: మండలంలోని శైవక్షేత్రం చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం రాత్రి లక్ష పుష్పార్చన ఘనంగా జరిగింది. అమావాస్య తిథితో పాటు శివుడికి ప్రీతికరమైన సోమవారం కూడా కావడంతో భక్తులు అధికసంఖ్యలో క్షేత్రానికి విచ్చేశారు. తొలుత ప్రధానాలయం నుంచి పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను సన్నాయి వాయిద్యాలు, భక్తుల శివన్నామస్మరణల మధ్య పల్లకి సేవతో మహామంటపానికి తీసుకువచ్చారు. అనంతరం ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ శిష్యబృందం వేద మంత్రాలతో లక్ష పుష్పార్చన ఉత్సవం ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగించారు. పుష్పార్చన అనంతరం స్వామివారి చెంత పూజలందుకున్న పుష్పాలను తీసుకునేందుకు భక్తులు పోటీపడ్డారు. కాగా ఆలయానికి వచ్చిన భక్తులు కొందరు కొండపై నిద్ర చేయగా మరికొందరు దర్శనం చేసుకుని తిరుగు ప్రయాణమయ్యారు. కార్యక్రమంలో దేవస్థాన ఈవో సిరికొండ నవీన్‌కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నప్రసాద వితరణ: లక్ష పుష్పార్చన ఉత్సవంలో పాల్గొనేందుకు చెర్వుగట్టు క్షేత్రానికి విచ్చేసిన భక్తులకు ఎల్లారెడ్డిగూడెం ఆర్చి వద్ద ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆర్యవైశ్య నిత్యాన్నదాన ట్రస్టు, వృద్ధాశ్రమం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో సత్రం చైర్మన్ రంగా శేఖర్, వైస్‌చైర్మన్ మీలా సోమయ్య, ట్రస్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పార్వతీ పరమేశ్వర ఉత్సవమూర్తులను లక్ష పుష్పాలతో అర్చిస్తున్న అర్చకులు



చెర్వుగట్టుపై నిద్రించేందుకు వచ్చిన భక్తులు

ఉగాది శుభాకాంక్షలతో

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

11.00,2.30,6.00,9.30

ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30

శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30

సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15

శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

జెమిని 70ఎంఎం - మంచిర్యాల

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

ఉగాది శుభాకాంక్షలతో

విజయవంతమైన 2వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

11.15,2.30,6.00,9.15

ఉగాది శుభాకాంక్షలతో


ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



SHIVA SAI FILMS 9030161717

ఉగాది శుభాకాంక్షలతో

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS RELEASE

ఉగాది శుభాకాంక్షలతో

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

GLOBAL CINEMAS RELEASE

ఉగాది శుభాకాంక్షలతో

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15

Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30

First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

డీసీఎం డ్రైవర్‌కు పది సంవత్సరాల జైలు శిక్ష

భువనగిరి రూరల్, ఏప్రిల్ 8: మద్యం మత్తులో డీసీఎం నడిపి ముగ్గురి మృతికి కారణమైన నిందితుడికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ యాదాద్రిభువనగిరి జిల్లా ప్రథమ శ్రేణి జిల్లా అదనపు న్యాయమూర్తి మారుతీ దేవి తీర్పు చెప్పారు. భువనగిరి రూరల్ ఎస్‌ఐ వి. సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... 2022 జూన్ 9వ తేదీన వలిగొండ మండలం టేకులసోమారం గ్రామానికి చెందిన దండబోయిన నర్సింహ, అతని వదిన దండబోయిన జంగమ్మ, భార్య రాజ్యలక్ష్మీ సమీప బంధువుల అంత్య క్రియలకు హాజరయ్యేందుకు బొమ్మలరామారం మండలం చౌదరిపల్లికి బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యలో హన్మాపురం శివారులో భువనగిరి పట్టణ అర్బన్‌కాలనీకి చెందిన మహ్మద్ అఫ్సర్ పాషా మద్యం మత్తులో డీసీఎం నడుపుతూ ఎదురుగా బైక్‌పై వస్తున్న వీరిని ఢీ కొట్టాడు. దీంతో ముగ్గురూ ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. అప్పటి రూరల్ ఎస్‌ఐ రాఘవేందర్‌గౌడ్, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. ప్రాసిక్యూషన్ నేరనిరూపన చేయగా న్యాయమూర్తి మారుతీదేవి నిందితుడికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. అదేవిధంగా బాధిత కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా మంజూరీ చేయాల్సిందిగా ప్రభుత్వానికి సిఫారసు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

మహిళ మెడనుంచి పుస్తెలతాడు అపహరణ

భువనగిరి రూరల్, ఏప్రిల్ 8: డాబాపై నిద్రిస్తున్న మహిళ మెడలోంచి బంగారు పుస్తెలతాడును గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. ఈ సంఘటన యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలం చీమలకొండూరులో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పల్లెర్ల రేణుక తన ఇంటి డాబాపై కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలోంచి మూడు తులాల బంగారుపుస్తెల తాడును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలు భువనగిరి రూరల్ పోలీసులకు సమాచారం ఇచ్చింది. రూరల్ ఎస్‌ఐ వి. సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

తిప్పర్తి, హుజూర్‌నగర్, ఏప్రిల్ 8: ఇసుకను అక్రమంగా తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను నల్లగొండ, యాదాద్రి జిల్లా పోలీసులు పట్టుకున్నారు. నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం గ్రామానికి చెందిన చిట్యాల ప్రవీణ్, దాసరి నవీన్, తిప్పర్తి మండలంలోని ఇండ్లూరు గ్రామానికి చెందిన జెల్లి విజయ్ ఎలాంటి అనుమతులు లేకుండా మాడ్గులపల్లి మండలంలోని బొమ్మకల్ వాగు నుంచి ఇసుకను తరలిస్తుండగా వాటిని పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్లపై కేసు నవె దు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిప్పర్తి ఎస్‌ఐ డి. రాజు తెలిపారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలంలోని శ్రీనివాసపురంలోని వేములూరు వాగు నుంచి అమరవరానికి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శ్రీనివాసపురం శివారులో సీజ్ చేసినట్లు ఎస్‌ఐ ముత్తయ్య తెలిపారు.

రూ. 3.50లక్షల నగదు స్వాధీనం

చిట్యాల రూరల్, కోదాడ రూరల్, ఫిబ్రవరి 8: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తనిఖీల్లో భాగంగా పోలీసులు సోమవారం రూ. 3.50లక్షలు స్వాధీనం చేసుకున్నారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి చెక్‌పోస్టు వద్ద జరిపిన తనిఖీల్లో రూ.2.80లక్షలను పోలీసులు పట్టుకున్నారు. పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా వట్టిమర్తి స్టేజీ వద్ద ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన ఎస్‌ఎస్‌టి బృందం, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు చిట్యాల ఎస్‌ఐ సైదబాబు పోలీసులు చెక్‌పోస్టు వద్ద వాహనాలను తనిఖీ చేశారు. తనిఖీల్లో ఇద్దరి వద్ద రూ. 2లక్షల 80వేలు పట్టుబడగా వాటికి సంబంధించిన రుజువులు చూపాలని ప్రశ్నించగా సమాధానం లేక పోవడంతో నగదును జప్తుచేసి నల్లగొండలోని ట్రెజరీకి తరలించినట్లు పోలీసులు తెలిపారు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలంలోని రామాపురం క్రాస్‌రోడ్డులోని సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఓ వ్యక్తి నుంచి రూ.70వేలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్‌ఐ అనిల్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైద్రాబాద్ వైపు వెళ్తున్న కారును తనిఖీ చేయగా, నగదు లభ్యమైనట్లు తెలిపారు. ఆధారాలు చూపకపోవడంతో సీజ్ చేసి ఎన్నికల అధికారికి అప్పగించినట్లు తెలిపారు.

30క్వింటాళ్ల నల్లబెల్లం, 10లీటర్ల సారా..

తుంగతుర్తి, మద్దిరాల ఏప్రిల్ 8: సారా తయారీకి వినియోగించే 30 క్వింటాళ్ల నల్లబెల్లం, 15కిలోల పటిక, 20లీటర్ల సారాను ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం పట్టుకుని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ రాకేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మద్దిరాల మండలం మామిళ్లమడవ గ్రామ శివారు రాంపురానికి వెళ్లే రోడ్డులో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం తనిఖీ చేస్తూ కర్ణాటక రాష్ట్రానికి చెందిన బొలేరో వాహనంతో పాటు ఆటోలో తరలిస్తున్న రూ.1.60లక్షల విలువైన 63బస్తాల్లో తరలిస్తున్న 30క్వింటాళ్ల నల్లబెల్లం, 15కిలోల పటిక, 20లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. వీటిని తరలిస్తున్న మద్దిరాల మండలం మామిళ్లమడవ గ్రామానికి చెందిన షేకు సైదులు, శివకుమార్ వాహనాలను వదిలిపెట్టి పరారయ్యాడని తెలిపారు. ఆటో, బొలేరో వాహనాన్ని సీజ్‌చేసి, నిందితులు సైదులు, శివకుమార్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సైదులుపై గతంలో నల్ల బెల్లం తరలిస్తున్న కేసులు ఉన్నాయన్నారు. విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌ఐ మల్లేష్, గోపాల్‌రావు, మూర్తి కానిస్టేబుళ్ల శ్రీను, ఆయూబ్, అఫ్సర్, శేఖర్‌రెడ్డి, బ్రహ్మం, రమేష్, నాగరాజు పాల్గొన్నారు. నల్లబెల్లం, పటిక, సారా స్వాధీనం చేసుకున్న సిబ్బందిని ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ సంతోష్, ఏఈఎస్ కిషన్‌నాయక్ అభినందించారు.

విద్యుత్ వైర్లు తగిలి గడ్డి దగ్ధం

మఠంపల్లి, ఏప్రిల్ 8: విద్యుత్ వైర్లు తగిలి సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని యాతవాకిళ్ల గ్రామంలో గడ్డి దగ్ధమైంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. యాతవాకిళ్ల గ్రామానికి చెందిన బైరి శ్రీను సోమవారం తన వ్యవసాయ పొలం నుంచి నాలుగు ఎకరాల్లో ఉన్న గడ్డిని టాక్టర్‌లో ఇంటికి తీసుకువస్తుండగా, గ్రామంలోని విద్యుత్ వైర్లు ప్రమాదవశాత్తు తగిలి నిప్పురవ్వలు పడి మంటలు అంటుకున్నాయి. ఒక్కసారిగా మంటలు వ్యాపించడంతో గడ్డి పూర్తిగా కాలిపోయింది. గ్రామస్థులు గ్రామ పంచాయతీ నీటి ట్యాంకర్, బిందెలతో నీటిని చల్లి మంటలను ఆర్పారు. ఈ ప్రమాదంలో రూ.40వేల విలువైన గడ్డి దగ్ధమైందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

కుక్క మృతితో దుర్వాసన

● *జీతాలు ఇవ్వడంలేదని తరలించని పంచాయతీ సిబ్బంది*

మోతె, ఏప్రిల్ 8: సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని నామవరంలోని గాయం రవీందర్‌రెడ్డి వీధిలో నాలుగు రోజుల క్రితం కుక్క మృతి చెందడంతో దుర్వాసన వస్తోంది. ప్రజల ఆ వైపు వెళ్లలేకపోతున్నారు. ఈ విషయాన్ని గ్రామ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోవడంలేదని గ్రామస్థులు తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలిపితే, తమకు జీతాలు ఇవ్వడం లేదని చెబుతున్నారని తెలిపారు. గ్రామ ప్రత్యేకాధికారి తహసీల్దార్ సంఘమిత్ర దృష్టికి తీసుకువెళదామన్నా, ఆమె గ్రామానికి వచ్చిన దాఖలాలు లేవన్నారు. గ్రామంలో ప్రత్యేక అధికారి అందుబాటులో లేనందున ఆదే బాటలో సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

గంజాయి తరలిస్తుండగా..

భువనగిరి టౌన్, ఏప్రిల్ 8: హైదరాబాద్ నుంచి యాదగిరిగుట్టకు అక్రమంగా గంజాయి తరలిస్తున్న నిందితుడిని భువనగిరి పట్టణ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. పట్టణ ఎస్‌ఐ అరుణ్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ దూల్‌పేటకు చెందిన ఆదర్శ్‌సింగ్ హీరోహోండా యాక్టివా వాహనంపై గంజాయి తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణ శివారులో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. అతని వద్ద 120 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.2500 ఉంటుందని ఎస్‌ఐ తెలిపారు.

'మట్టి అక్రమంగా తరలిస్తే చర్యలు'

మఠంపల్లి, ఏప్రిల్ 8: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండంలోని చెరువులు, కుంటల నుంచి మట్టిని అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నీటిపారుల శాఖ డీఈ భిక్షం, ఏఈ తుమ్మల శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. రైతుల పేరుతో కొంతమంది దళారులు మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. చెరువు శిఖం భూములను ధ్వంసం చేస్తూ, ప్రభుత్వ వనరులను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నవారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

రైలు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వలిగొండ, ఏప్రిల్ 8: రైలు ప్రమాదంలో ఒక వ్యక్తికి సోమవారం తీవ్రగాయాలయ్యాయి. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పాటిబండ్ల నాగార్జున యాదాద్రిభువనగిరి జిల్లా వలిగొండ మండలం రైలే స్టేషన్ రైల్వే ట్రాక్‌పై పడి ఉన్నాడు. అతని చేతిలో సికింద్రాబాద్ నుంచి గుంటూరు వైపునకు కొనుగోలు చేసిన రైల్వే టికెట్ లభించింది. అతను గుంటూరు వాసిగా అనుమానిస్తున్నారు. ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. క్షతగాత్రుడికి తీవ్రగాయాలు కావడంతో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.

పౌల్ట్రీ పరిశ్రమకు ఎండదెబ్బ


మద్దిరాల మండలం కుక్కడం గ్రామ శివారులో కోళ్లఫాంకు ఎండ నుంచి రక్షణకు ఏర్పాటు చేసిన బస్తాలు

- » సూర్యాపేట జిల్లాలో 40 పౌల్ట్రీఫాంలు
- » పెరుగుతున్న ఎండలతో కోళ్లు మృత్యువాత
- » ఒక్కో ఫాంలో రోజుకు 20 నుంచి 25 దాకా
- » 25లక్షల లేయర్ కోళ్లు, మూడు లక్షల బాయిలర్ కోళ్ల పెంపకం

సూర్యాపేటటౌన్, ఏప్రిల్ 8: పౌల్ట్రీ పరిశ్రమకు ఎండదెబ్బ తగులుతోంది. రోజురోజుకు జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో ఫాంలలో కోళ్లు పెద్ద ఎత్తున మృతిచెందుతున్నాయి. ఒక్కో కోళ్ల ఫాంలో రోజుకు కనీసం 20నుంచి 25దాకా కోళ్లు చనిపోతున్నాయి. దీంతో కోళ్ల పరిశ్రమల యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా చలికాలంలో ఒక కోడి 36 నుంచి 40 రోజుల్లో రెండు కిలోల 200గ్రాములు పెరుగుతుంది. ఎండలు పెరుగుతుండడంతో ప్రస్తుతం ఒక కోడి 40నుంచి 43 రోజుల వరకు కూడా కిలో 800గ్రాములు మాత్రమే పెరుగుతుంది. దీంతో ఉత్పత్తి తగ్గుతోందని కోళ్ల పరిశ్రమల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 40 వరకు భారీ, మధ్యతరహా కోళ్ల ఫాంలు ఉన్నాయి. వేసవి తీవ్రత నుంచి కోళ్లను కాపాడేందుకు కోళ్ల ఫాంల యజమానలు వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయినప్పటికీ వేసవి తీవ్రత దృష్ట్యా కోళ్లు మృతి చెందుతున్నాయి. వేసవిలో కోళ్లకు వివిధ రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ప్రజలు వేసవిలో చికెన్ తినేందుకు కొంత మేర వెనకాడుతున్నారు. వేసవిలోని మూడు నెలలు పౌల్ట్రీ పరిశ్రమ పల్టీ కొడుతుంది. వర్షాలు పడితే కాని కోళ్ల పరిశ్రమ కుదురుకునే పరిస్థితి కనబడడం లేదని కోళ్ల ఫాంల యజమానులు పేర్కొంటున్నారు.

వేసవిలో వస్తున్న వ్యాధులు

ఎండల తీవ్రతకు కోళ్లకు అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఎక్కువగా రానికేట్, న్యూమోనియా, డయోసిస్‌తో పాటు వివిధ రకాల వ్యాధులు సోకుతున్నాయి. సకాలంలో కోళ్లకు వ్యాక్సిన్లు వేస్తే వ్యాధుల నుంచి కాపాడుకునే అవకాశముంది. అందుకోసం కోళ్ల పరిశ్రమల యాజమాన్యాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే బాగుంటుంది. జిల్లాలో భారీ, మధ్యతరహా కోళ్ల పరిశ్రమలు సుమారు 40వరకు ఉన్నాయి. వాటిలో లక్షల సంఖ్యలో బాయిలర్, లేయర్ కోళ్లు పెంచుతున్నారు. వాటిలో 9 లేయర్ కోళ్లను పెంచే ఫాంలు ఉండగా, మిగితా 31 బాయిలర్ కోళ్లను పెంచే ఫాంలు ఉన్నాయి. వీటిలో లేయర్ కోళ్ల(గుడ్లుపెట్టేవి) ఫాంలలో సుమారు 25లక్షల కోళ్లు పెంపకంలో ఉన్నాయి. మిగతా ఫాంలలో బాయిలర్ కోళ్లు 3లక్షల వరకు పెంపకంలో ఉన్నాయి.

పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

జిల్లాలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా వారం రోజులుగా 43డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో కోళ్ల పరిశ్రమలు నష్టాల బారిన పడుతున్నాయి. కోళ్లు ఎండ తీవ్రత తట్టుకోలేక చనిపోతున్నాయి. గుడ్లు పెట్టే లేయర్ కోళ్లు గుడ్లను కూడా తక్కువగా ఉత్పత్తి చేస్తున్నాయి. రోజు కోళ్ల పరిశ్రమలో 20 నుంచి 25 దాకా కోళ్లు మృతి చెందుతున్నాయి.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

వేసవిలో ఎండ తీవ్రత నుంచి కోళ్లను రక్షించేందుకు కోళ్ల పరిశ్రమల యజమానులు పలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. కోళ్ల ఫాం చుట్టూ తడకలు, గోనె సంచులు ఏర్పాటు చేస్తున్నారు. కోళ్ల ఫాంలు ఎక్కువగా రేకుల షెడ్డులోనే ఉంటున్నాయి. అందుకోసం రేకులపైన జమ్ము, తాటికమ్మలను వేస్తున్నారు. వీటితో పాటు నీటిని కూడా కోళ్ల పైకి స్ప్రే చేస్తున్నారు. రోజు పలుమార్లు కోళ్ల ఫాంలకు తడకలు, గోనె సంచులను నీటితో తడుపుతూ కోళ్లకు కొంత మేర ఉష్ణోగ్రతను తగ్గించే విధంగా చర్యలు చేపడుతున్నారు. యాజమాన్యాలు కోళ్లకు అందించే నీటిలో గ్లూకోజ్ పౌడర్‌ను కలిపితే కోళ్లు ఎండ తీవ్రత నుంచి తట్టుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అదే విధంగా రోజు 20 నుంచి 30సార్లు కోళ్లపై నీరు స్ప్రే చేస్తేనే మృతిచెందకుండా ఉండే అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు.

కోళ్లు చనిపోతున్నాయి

కోళ్లు ఎండ తీవ్రతకు తట్టుకోలేక చనిపోతున్నాయి. ఎండల నుంచి రక్షణకు అనేక ప్రత్యామ్నాయ చర్యలు చేపడుతున్నాం. వడ గాలి తగలకుండ కోళ్లకు తడిపిన గొనె బస్తాలు ఫాం చుట్టూ కట్టి, గంటకొకసారి నీళ్లు కొడుతున్నాం. ఎండల తీవ్రతతో చికెన్ విక్రయాలు కొంత తగ్గాయి. గతంలో కన్నా ప్రస్తుతం చికెన్ ధరలు పెరిగింది. ఉత్పత్తి లేక పోవడం వల్లే చికెన్ ధరలు పెరుగుతున్నాయి.

- భద్రారెడ్డి, కోళ్ల ఫాం నిర్వహకుడు, మోత మండలం నామారం గ్రామం.

ధరలపై ప్రభావం

వేసవిలో చికెన్ అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి. ఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో చికెన్ తినేందుకు ప్రజలు వెనకాడుతున్నారు. అయినప్పటికీ ఉత్పత్తి తగ్గడంతో చికెన్ ధరలు పెరిగాయి. జనవరిలో కేజీ చికెన్ రూ. 160 నుంచి రూ.180 దాకా ఉంటే 15 రోజుల నుంచి చికెన్ ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం కేజీ చికెన్ రూ.260 ఉండగా స్కిన్‌లెస్ రూ.300కు అమ్మకాలు సాగుతున్నాయి. వేసవి తీవ్రతకు ఆహారం సరిగా తీసుకోక బరువు కూడా పెరగడం లేదు. గుడ్లు పెట్టే లేయర్ కోళ్లు వాటి ఉత్పత్తి విషయంలో కూడా గుడ్ల సంఖ్య ఎండ తీవ్రత దృష్ట్యా తగ్గాయి. ఎండల తీవ్రతతో లేయర్ కోళ్లు గుడ్లు పెట్టే సంఖ్య తగ్గిపోయింది. రోజు ఒక గుడ్డు ఉత్పత్తి చేసే కోళ్లు రెండు, మూడు రోజులకు ఉత్పత్తి చేస్తున్నాయి.

కాంగ్రెస్ పాలనలో దుర్భర పరిస్థితులు

చౌటుప్పల్ రూరల్, ఏప్రిల్ 8: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 2014కు ముందు ఉన్న దుర్భర పరిస్థితులు ఏర్పడ్డాయని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆరోపించారు. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దామెర శివారులోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన మునుగోడు నియోజకవర్గ బీఆర్‌ఎస్ నాయకుల, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ అసమర్థత కారణంగా రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోందని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి దగుల్బాజీ మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. అధికారం కోసం అడ్డదారులు తొక్కుతున్న కాంగ్రెస్ నాయకులను ఎన్నికల్లో బొందపెడుతామని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు పొరపాటున ఓటు వేశామని ప్రజలు పశ్చాతపం పడుతున్నారన్నారు. నీళ్లను సక్రమంగా వాడుకోలేని దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులని, ప్రజలను నట్టేట ముంచుతున్నారని విమర్శించారు. జిల్లాలోని కాంగ్రెస్ నాయకులు రైస్‌మిల్లుల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను భయపెట్టే మొగాడు రాష్ట్రంలో ఇంకా పుట్టలేదన్నారు. 100 రోజుల్లో చేరికలు తప్ప కాంగ్రెస్ పార్టీ సాధించింది శూన్యమన్నారు. కాంగ్రెస్‌లో ప్యారాచూట్ నాయకులు చేరారని, నిజమైన కార్యకర్తలే వారి సంగతి చూస్తారన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు కాపాడాలంటే బీఆర్‌ఎస్ గెలిస్తేనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, రాజ్యసభ మాజీ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యేలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, రవీంద్రనాయక్, బూడిద బిక్షమయ్య గౌడ్, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, పల్లె రవికుమార్‌గౌడ్, పాల్వాయి స్రవంతి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

100 రోజుల్లోనే అనేక కార్యక్రమాలు

చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 8: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే పేద ప్రజల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేశామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను ఎంపీ గా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్‌లో రాజీలేని పోరాటం సాగించానని అన్నారు. సోనియాగాంధీ నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్రం సాకారం జరిగిందని, కానీ తెలంగాణలో కాంగ్రెస్ అధికారాన్ని చేపట్టేందుకు పది సంవత్సరాలు పట్టిందన్నారు. పేద ప్రజల కోసం ఆలోచన చేసేది ఒక కాంగ్రెస్ పార్టీయే నని, పేద ప్రజల కోసమే కాంగ్రెస్ పని చేస్తుందన్నారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్‌ఎస్‌ను ప్రజలు తరిమికొట్టారని, భువనగిరి పార్లమెంట్ పరిధిలో బీఆర్‌ఎస్ కంటే కాంగ్రెస్ 2.70లక్షల ఓట్ల ఆధిక్యతలో ఉందన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీల తప్పుడు ప్రచారాన్ని ఎప్పటి కప్పుడు తిప్పికొట్టాలని, ఈ రెండు పార్టీలు రెండవ స్థానం కోసం పోరాటం చేస్తున్నాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవినీతి జరిగిందని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పదే పదే ప్రకటనలు చేసింది తప్ప చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అనేక కార్యక్రమాలను అమలు చేయించిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కిందని తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి పబ్బు రాజు, మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహ, దాచెపల్లి ప్రకాష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

ఉమ్మడి జిల్లా ప్రజలకు ప్రముఖుల ఉగాది శుభాకాంక్షలు

నల్లగొండ కల్చరల్, సూర్యాపేటఅర్బన్, తిరుమలగిరి, కోదాడటౌన్, సూర్యాపేట(కలెక్టరేట్), ఏప్రిల్ 8: ఉమ్మడి జిల్లా ప్రజలకు ప్రముఖులు క్రోధి నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో గడపాలని కాంక్షించారు. షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పండుగ అని జీవితంలో వచ్చే కష్టసుఖాలను గుర్తు చేసే పండుగ అని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పేర్కొన్నారు. క్రోధి నామ సంవత్సరంలో అందరికీ అన్ని శుభాలు జరగాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి పేర్కొన్నారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే క్రోధి నామసంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు వెల్లువిరియాలని సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆశించారు. ప్రజలు ఉగాది పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ కోరారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మునిసిపల్ కేంద్రంలోని కాంగ్రెస్ నాయకుడు నరేష్ నివాసంలో ఉగాది వేడుకలకు హాజరై ఉగాది పచ్చడి సేవించి, ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సుఖసంతోషాల కలయికే ఉగాది అని సూర్యాపేట కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ పేర్కొన్నారు. ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాని కోరారు.


సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో ఉగాది పచ్చడి సేవిస్తున్న ఎమ్మెల్యే సామేల్

దొంగ అరెస్ట్.. ఐదు బైక్‌లు స్వాధీనం

సూర్యాపేటక్రైం, ఏప్రిల్ 8: బైక్ దొంగను సూర్యాపేట పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ జి. రాజశేఖర్ వెల్లడించారు. ఆత్మకూర్(ఎస్) మండల కేంద్రానికి చెందిన సాకాని పవన్‌కళ్యాణ్ డిగ్రీ చదువుతూ పార్ట్‌టైంగా సూర్యాపేటలోని వాహనాల వాటర్ సర్వీసింగ్ కేంద్రంలో పనిచేస్తున్నాడు. అతడు చేసే పనులకు ఖర్చులకు డబ్బులు సరిపోకపోవడంతో సులవుగా డబ్బులు సంపాదించాలని ఆలోచించి బైక్‌లను దొంగిలించాలని నిర్ణయించుకున్నాడు. అందులో భాగంగా రెండు నెలలుగా జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిలిపి ఉన్న బైక్‌లను చోరీ చేశాడు. చోరీ చేసిన బైక్‌లను అతడి స్నేహితుడి నివాసంలో భద్రపరిచాడు. వాటిని విక్రయించేందుకు సోమవారం ఉదయం నెంబరు లేని బైక్‌పై కొత్తబస్టాండ్ వైపు నుంచి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైపు వస్తుండగా ఎన్‌టీఆర్ పార్కు సమీపంలో వాహనాలు తనిఖీలు చేస్తున్న పోలీసులు ఆపి బైక్ కాగితాలు చూపించాలని పోలీసులు కోరగా కాగితాలు లేవని సమాధానం చెప్పాడు. అతడి ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండడంతో పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించారు. విచారణలో రెండు నెలల నుంచి సుమారు లక్షన్నర విలువ చేసే ఐదు బైకులు చోరీ చేసినట్లు అంగీకరించాడు. దీంతో చోరీ చేసిన బైక్‌లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ ఎస్‌ఐలు లోకేష్‌కుమార్, కుశలవ, సిబ్బంది క్రిష్టయ్య, కర్ణాకర్, ఆనంద్, మధు ఉన్నారు.


వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

హరిహరులకు విశేష పూజలు


ప్రధానాలయంలో పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 8: యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామివారి యాదగిరి కొండపై సోమవారం హరిహరులకు విశేష పూజలు కొనసాగాయి. స్వయంభు స్వామిఅమ్మవారికి శ్రీవైష్ణవ పాంచరాత్రాగమరీతిలో, అనుబంధం ఆలయంగా కొనసాగుతున్న పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామివారికి శివాల యంలో స్ఫటిక మూర్తులకు శైవాగమశాస్త్రరీతిలో నిత్య కైంకర్యాలు నిర్వహించారు. ప్రధానాలయంలో సుప్రభాత సేవతో స్వామిఅమ్మవారలను మేల్కొలిపిన అర్చకస్వాములు మూలమూర్తులను వేదమంత్ర పఠనాలు, పంచామృతాలతో అభిషేకించి, తులసీ దళాలతో అర్చించారు. అష్టభుజి ప్రాకార మండపంలో ఉత్సవమూర్తులను దివ్య మనోహరంగా అలంకరించిన పూజారులు విశ్వక్సేనుడికి తొలి పూజలు చేపట్టి సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం వేళ అలంకార వెండి జోడు సేవలు, సహస్రనా మార్చనలు ఆగమశాస్త్రరీతిలో కొనసాగాయి. శివాలయంలోని ముఖమండపంలో స్ఫటిక మూర్తును అర్చకులు వేదమంత్ర పఠనాలు, మంగళ వాయిద్యాల మధ్య పంచామృతాలతో అభిషేకించారు. శివపార్వతుల ఉత్స మూర్తులకు పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు. భక్తుల రద్దీ సాధా రణంగా ఉంది. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 21,36,071ల ఆదాయం సమకూరినట్లు దేవస్థాన ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

సంప్రదాయబద్ధంగా లక్ష్మీనృసింహుడి కల్యాణం

మఠంపల్లి: ప్రసిద్ధ మట్టపల్లి పుణ్యక్షేత్రంలో లక్ష్మీనృసింహుని నిత్య కల్యాణాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో విష్వక్సేన ఆరాధన, పుణ్యా హవాచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాసన అనంతరం స్వామివారికి మాంగల్యధారణ, తలంబ్రాలతో నిత్య కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. అనంతరం స్వామివారికి మహానివేదన పెట్టి, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం దివ్యమూర్తులకు గరుడోత్సవం జరిగింది. ఆలయ తిరువీధుల్లో స్తంభోద్భవుడిని ఊరేగించారు. అనంతరం దేవతమూర్తులను ఆలయ ప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, ఈవో సిరికొండ నవీన్, అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, కృష్ణమాచార్యులు, రామాచార్యులు, ఫణిభూషణమంగాచార్యులు, నరసింహమూర్తి, లక్ష్మీనరసింహమూర్తి, సీతారామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

తుర్కపల్లి, ఏప్రిల్ 8: యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండంలోని ముల్కలపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందింది. ఎస్‌ఐ తక్యుయోద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన డొంకెన రాములు, ఆయన భార్య రాజమణి(50)తో కలిసి సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనం(టీవీఎస్ ఎక్సెల్)పై తుర్కపల్లి మండల కేంద్రంలో ఉన్న తమ బంధువుల ఇంటికి వస్తున్నారు. ముల్కలపల్లి పెట్రోల్ బంక్ సమీపంలో తుర్కపల్లి వైపు నుంచి భువనగిరి వైపు మండలంలోని మల్కాపూర్‌లోని ఓ పౌల్ట్రీఫాంలో కార్మికుడిగా పనిచేస్తున్న సత్యం మోటార్ సైకిల్‌ను అతి వేగంగా నడుపుతూ ఎదురుగా వచ్చి రాములు దంపతులను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ డొంకెన రాములు, ఆయన భార్య రాజమణి, సత్యంను స్థానికులు వెంటనే 108 వాహనంలో చికిత్స నిమిత్తం భువనగిరి జిల్లాకేంద్ర ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన రాములు భార్య రాజమణి మార్గమధ్యలో మృతిచెందింది. రాములు జిల్లాకేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా సత్యం పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆసుపత్రిలో వైద్యులు చెప్పడంతో అతనిని సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. రాజమణి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు వెంట పడి ఉన్న వృద్ధుడు..

మునగాల రూరల్: సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో హైవే పక్కన పడి ఉన్న వృద్ధుడు మృతిచెందాడు. ఎస్‌ఐ అంజిరెడ్డి సోమవారం తెలిపిన వివరాల ప్రకారం... విజయవాడకు చెందిన దుగ్గినేని రాంబాబు(60) చేతిపైన గాయాలతో రోడ్డు పక్కన పడి ఉండగా పోలీసులకు సమాచారం అందింది. వెంటనే అతనిని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నామని, రాంబాబు కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

హుజూర్‌నగర్: సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలంలోని గోపాలపురంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన చెడపంగు కార్తీక్ సోమవారం మోటార్ సైకిల్‌పై వెళుతూ గ్రామ శివారులో డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కార్తీక్ తలకు తీవ్రగాయమైంది. స్థానికుల సమాచారంతో 108 అంబులెన్సులో క్షతగాత్రుడిని హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తరలించారు.

ఉమ్మడి జిల్లాలో కాస్త తగ్గిన సూరీడు

నల్లగొండ జిల్లా మాడ్గులపల్లిలో గరిష్ఠంగా 40.7 డిగ్రీలు ● యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలో కనిష్ఠంగా 35.3 డిగ్రీలు

నల్లగొండ, ఏప్రిల్ 8: వారం రోజులుగా భానుడి ఉగ్రరూపాన్ని చూసిన ఉమ్మడి నల్లగొండ ప్రజలు సోమవారం కాస్త ఉపశమనం పొందారు. వాతావరణంలో మార్పులతో సాయంత్రం చల్లటి గాలులు వీచాయి. నిన్నటి వరకు 44.5డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవడంతో ఎండ వేడిమికి ప్రజలు బయటకు రావడంలేదు. దీంతో ప్రధాన రోడ్లతోపాటు పట్టణాల్లోని ప్రధాన కూడళ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. సోమవారం వాతావరణంలో మార్పులు రావడంతో ప్రజలు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. నల్లగొండ జిల్లా మాడ్గులపల్లిలో గరిష్ఠంగా 40.7 డిగ్రీలు, చింతపల్లి మండలం గొడకండ్ల గ్రామంలో 36.1 డిగ్రీలు కనిష్ఠంగా నమోదైంది. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలో గరిష్ఠంగా 40.2డిగ్రీలు, తుంగతుర్తిలో 36.0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం బిజిలాపూర్‌లో గరిష్ఠంగా 39.6 డిగ్రీలు, తుర్కపల్లి మండలం మన్నెవారి గ్రామంలో 35.3 కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.


ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా మొక్కలకు నీరు పోస్తున్న కార్మికులు

ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను పూర్తిచేయాలి

దేవరకొండ, ఏప్రిల్ 8: డిండి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులను పూర్తి చేసి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగు, తాగునీరు అందించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి కోరారు. దేవరకొండ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం నల్లగొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల, ఎస్ఎల్‌బీసీ, నక్కలగండి, పెండ్లిపాకల ప్రాజెక్టులను పూర్తిచేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి ప్రధాని నరేంద్రమోదీకి గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ, రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు ఖైనుద్దీన్, సుదర్శన్‌రెడ్డి, కేశవరెడ్డి, రామస్వామి పాల్గొన్నారు.

రైతులు మేలు రకం వంగడాలను ఎంపిక చేసుకోవాలి

కేతేపల్లి, ఏప్రిల్ 8: ప్రభుత్వం తయారు చేసే మేలు రకం వరి వంగడాలను రైతులు ఎంపిక చేసుకోవాలని వరంగల్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ (ఏడీఆర్) ఉమారెడ్డి సూచించారు. వరంగల్ పరిశోధన కేంద్రంలో తయారు చేసిన 1537 రకం వరి విత్తనాలను కేతేపల్లి మండలంలోని కాసనగోడుకు చెందిన సయ్యద్ భాషా సాగుచేశారు. కోతకు వచ్చిన పంటను సోమవారం ఆయన పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ సతీష్‌చంద్ర, డాక్టర్ బి.వెంకన్నలతో కలిసి క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఏపీ ఎరువులు, క్రిమి సంహారక ఏపీ మోతాదుల్లో వినియోగించారని రైతు భాషాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏడీఆర్ ఉమారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వరంగంలోని మేలు రకం విత్తనాలను వినియోగించి అధిక లాభాలు పొందాలని సూచించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ కందుల మోహన్ తదితరులు ఉన్నారు.

'జీవో 1334ను వెంటనే రద్దు చేయాలి'

దేవరకొండ, ఏప్రిల్ 8: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు నష్టం కలిగించే జీవో 1334ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని 24 రోజుల పాటు సమ్మె చేసి సాధించుకున్న టీచర్‌కు రూ.2లక్షలు, ఆయాకు రూ.1లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్లను యథావిధిగా అమలుచేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1334 ఐసీడీఎస్ సర్క్యులర్ ద్వారా రూ.లక్ష మాత్రమే బెనిఫిట్స్ ఇస్తామని చెప్పి 60ఏళ్లు నిండిన టీచర్లు, ఆయాలను ఇంటికి పంపించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. ఆ జీవోను వెంటనే రద్దు చేయాలని, అంగన్‌వాడీలకు రూ.2లక్షలు బెనిఫిట్స్ అందజేయాలని, కనీస వేతనం రూ.24వేలు అందజేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.





మత సామరస్యంతో మెలగాలి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 8: ప్రజలంతా మత సామరస్యంతో మెలగాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం నార్కట్‌పల్లి మజీద్‌లో నిర్వహించిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊశయ్య, నాయకులు బండ సాగర్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, వడ్డే భూపాల్‌రెడ్డి, సత్తయ్య, స్వామిగౌడ్, భరత్, నర్సిరెడ్డి, సమద్, సత్తి, సమద్, అజీజ్, నర్సింహ, రుద్రారెడ్డి, పశుపతి, గిరి తదితరులు పాల్గొన్నారు.


నార్కట్‌పల్లిలో జరిగిన ఇఫ్తార్ విందు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే

● మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎస్‌కే సమద్ ఇంట్లో ఆదివారం రాత్రి జరిగిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే వీరేశం పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

తిప్పర్తి: ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ఎంపీపీ విజయలక్ష్మీలింగారావు అన్నారు. మండలంలోని ఇండ్లూరు గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆమె హాజరై మాట్లాడారు. శాంతియుతంగా పండుగలను నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇండ్లూరు మాజీ సర్పంచ్ పేరం వెంకన్న, మైబెల్లి, మల్సూర్, రషీద్, ఎండి జానీ, ఎస్‌కె. లతీఫ్, కలీల్ తదితరులు పాల్గొన్నారు.


టీజీవోస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లింలు

టీజీవోఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

నల్లగొండ టౌన్: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం ముస్లిం మైనార్టీలకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానాతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమానికి టీజీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఏలూరి శ్రీనివాసరావు, కార్యదర్శి సత్యనారాయణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, ఉపేందర్‌రెడ్డి రవి, గోనారావు, శ్రీనివాసమూర్తి, జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దీన్, ఎండీ ఇస్మాయిల్, రాజారాం, మంగ్యానాయక్, యూకూబ్‌నాయక్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి

నార్కట్‌పల్లి, కనగల్, ఏప్రిల్ 8: వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, ఎంపీపీ కరీంపాష అన్నారు. సోమవారం నార్కట్‌పల్లి, కనగల్ మండలకేంద్రాల్లోని ఎంపీడీవో సమావేశ మందిరాల్లో నిర్వహించిన సర్వసభ్య సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. సర్పంచుల స్థానంలో బాధ్యతలు చేపట్టిన ప్రత్యేకాధికారులు గ్రామాల్లో నీటి సమస్య తీవ్రత, పరిష్కారాలను సూచించాలన్నారు. అధికారులు ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో సమావేశంలో ఎలాంటి తీర్మానాలు చేయలేదు.

● నార్కట్‌పల్లిలో నిర్వహించిన సమావేశంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నీటి ఎద్దడి నివారణ చర్యల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు సరిపోకపోతే తన కోటా నిధులు కేటాయిస్తానని అన్నారు. కొన్నేళ్ల క్రితం (డీటీసీపీ కాకుండా) గ్రామ పంచాయతీల అనుమతితో ఏర్పాటు చేసిన వెంచర్లలో అంతర్గత రోడ్ల కోసం తీసిన స్థలాన్ని కూడా ధరణిలో పాస్‌బుక్ జారీ కావడంతో విక్రయిస్తున్నారని ఎంపీపీ నరేందర్‌రెడ్డి సభలో తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. అలాంటి వాటిని గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టి వెంచరులో ఇళ్ల స్థలాలు కొన్నవారికి న్యాయం చేయాలని



నార్కట్‌పల్లిలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి

అన్నారు. కోరారు. విద్యుత్ సమస్యలపై చర్చించారు. శాపల్లి-జువ్విగూడెం ఆర్‌అండ్‌బీ రోడ్డు నిర్మాణ పనుల నాణ్యతపై జడ్పీ చైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీపీ నరేందర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో ఉమేష్‌చారి, తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావు, పీఆర్ డీఈఈ మహేష్ పాల్గొన్నారు.

● కనగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కరీంపాష అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో జయరాం, సింగిల్‌విండో చైర్మన్ సహదేవరెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

నల్లగొండ, ఏప్రిల్ 8: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయమని మునిసిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద సాయిశ్రీ కన్సల్టెన్సీ నిర్వాహకుడు మెరిశెట్టి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. చలివేంద్రం ఏర్పాటుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు చేయడం హర్షనీయమన్నారు. మాజీ కౌన్సిలర్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి 15 సంవత్సరాలుగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మునిసిపల్ వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్లు కేసాని వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు సమ్మద్, కందుకూరి భద్రయ్య, జీవీ యాదవ్, డాక్యుమెంట్ రైటర్లు కలీముల్లా, భాస్కర్‌రెడ్డి, దామోదర్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మునిసిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

పార్లమెంటు ఎన్నికల ఇన్‌చార్జి హరిప్రసాద్

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 8: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల జిల్లా ఇన్‌చార్జిగా పట్టణానికి చెందిన రూపావత్ హరిప్రసాద్ నియమితులయ్యారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న హరిప్రసాద్‌ను పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమిస్తూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఎన్ఎస్‌యూఐ విభాగం శక్తివంచన లేకుండా పనిచేస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. ఆయన నియామకంపై పలువురు ఎన్ఎస్‌యూఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.


హరిప్రసాద్

జాతీయ అవార్డు ఎంపిక కమిటీ సభ్యుడిగా శ్రీనివాస్‌గౌడ్

దేవరకొండ, ఏప్రిల్ 8: బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు నల్లగొండ జిల్లా సెలక్షన్ కమిటీ సభ్యుడిగా దేవరకొండకు చెందిన డాక్టర్ శ్రీనివాస్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డు కమిటీ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం జాతీయస్థాయి సంస్థ బహుజన సాహిత్య అకాడమీ వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారికి ప్రతీ సంవత్సరం అవార్డులను అందజేస్తుంది. అవార్డుల కమిటీకి జిల్లా కమిటీ సభ్యుడిగా ఎంపిక చేసినందుకు చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ జాతీయ అధ్యక్షుడు రాధాకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

బీజేవైఎం మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 8: బీజేవైఎం నల్లగొండ మండల అధ్యక్షుడిగా శ్రీకాంత్‌ను పార్టీ మండల అధ్యక్షుడు బోగరి అనిల్‌కుమార్ నియమించారు. సోమవారం జరిగిన సమావేశంలో నియమాక పత్రాన్ని శ్రీకాంత్‌కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ బీజేపీ బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. అనంతరం మండల కమిటీని ప్రకటించారు. మండల ఉపాధ్యక్షులు కొత్తపల్లి వెంకట్, పుట్ట బాలకృష్ణ, నవీన్‌కుమార్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ వివిధ మోర్చాల అధ్యక్షులతో పాటు నూతన కమిటీలను ప్రకటించారు.





'ఉపాధి' పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

మునుగోడు రూరల్, ఏప్రిల్ 8: గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు రెండు నెలలుగా రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య డిమాండ్ చేశారు. మునుగోడు మండలం పులిపల్పుల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఆయన పరిశీలించి అనంతరం కార్మికులతో మాట్లాడారు. మూడోసారి మోదీ అధికారంలోకి వస్తే ఉపాధి పథకాన్ని, ప్రజా పంపిణీ వ్యవస్థను ఎత్తివేయడం ఖాయమని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉపాధి చట్టం నిధులను కోత విధించిందని పేర్కొన్నారు. ఎన్నికల హామీలను విస్మరించిందని అన్నారు. అనంతరం పులిపల్పుల గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, నాయకులు కంభంపాటి మారయ్య, యాదయ్య, సైదమ్మ, పూలమ్మ, దుర్గమ్మ, లింగమ్మ, లక్ష్మి, జయమ్మ, కవిత, యాదయ్య పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

మిర్యాలగూడ రూరల్: ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలు ప్రతీ రోజు రూ.300 అందేలా పనిచేయాలని ఎంపీడీవో శేషగిరిశర్మ అన్నారు. సోమవారం మండలంలోని సుబ్బారెడ్డిగూడెం, ఆలగడప చెరువుల్లో పూడికతీత పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలు ఉదయం 6 గంటలకే వచ్చి పనులు చేయాలని సూచించారు. ఆయన వెంట ఎఫ్ఏ రాజేశ్వరి, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

తిరుమలగిరి(సాగర్): ఉపాధి పనులు చేపడుతున్న 100 మంది కూలీలకు వైద్య సిబ్బంది సోమవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. పల్లె దవాఖానా డాక్టర్ స్టెఫీ వైద్య సిబ్బంది వడదెబ్బ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ప్రమీల, ఆశా సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.











క్రీడల్లో రాణించాలి : బాలునాయక్

కొండమల్లేపల్లి: గ్రామీణ, పట్టణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ఆకాంక్షించారు. రంజాన్‌ను పురస్కరించుకొని మైనార్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమలోని క్రీడా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దూదిపాల రేఖరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, సిరాజ్‌ఖాన్, పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్‌రెడ్డి, ఎంఏక్రైసర్‌ఖాన్, సురేష్, పెద్దిశెట్టి సుధాకర్, సత్యం, భీమ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కోతుల మృతిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో ఈ నెల 3వ తేదీ బుధవారం వాటర్ ట్యాంకులో కోతులు మృతి చెందిన సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని కోరుతూ మానవహక్కుల, పారలీగల్ వాలంటీర్, ఆర్టీఐ యాక్టివిస్టు, ప్రజావేగు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నెకంటి కార్తీక్‌కుమార్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మునుగోడు, ఏప్రిల్ 8: జిల్లాలో చైన్‌స్నాచర్ గ్యాంగ్ సంచరిస్తుందన్న గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సీహెచ్ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలకు ఎవరైనా అపరిచిత వ్యక్తులు వచ్చినా, అనుమానితులు సంచరించినా వెంటనే 100 నెంబరుకు లేదా దగ్గరలోని పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరూ అధైర్యపడవద్దన్నారు. యువకులు ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు పంచాంగ శ్రవణం

నల్లగొండ కల్చరల్, ఏప్రిల్ 8: తిథి, వార, నక్షత్రం, యోగం, కరణాలను కలిపి పంచాంగం అంటారు. ఉగాది రోజున దేవాలయాల్లో బ్రాహ్మణులు, అర్చకులు పంచాంగ శ్రవణం చేస్తారు. పట్టణంలోని రామాలయం, వీటీ కాలనీలోని వేంకటేశ్వరస్వామి, హనుమాన్, షేర్‌బంగ్లాలోని సంతోషిమాత, తులసీనగర్ భక్తాంజనేయస్వామి, బీట్ మార్కెట్ రామకోటి స్థూప దేవాలయాల్లో పండుగ రోజు సాయంత్రం నూతన పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

మిర్యాలగూడ: ఈ ఏడాది రాజకీయ వైవిధ్యాలు తప్పవని శతాబ్ది పంచాంగకర్త, సిద్ధాంతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల హన్మంతరావు తెలిపారు.

వ్యాపారవేత్త రామనాథం మృతి

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 8: ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకుడు పానగంటి రామనాథం (70) మృతి బాధాకరమని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. రామనాథానికి గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలునాయక్ రామనాథం మృతదేహానికి వేర్వేరుగా పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయనతో వారికి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నివాళులర్పించిన వారిలో ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యెల్గురి వల్లపురెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్‌రెడ్డి, తేరా సత్యంరెడ్డి, శంకర్, వీరమళ్ల పరమేష్, బాబు, గున్నయ్య, రామయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా శ్రీమతి బల్ల నిర్మల, భర్త బెల్లం సాల్మన్ నివాసం ఇ.నం.4-11-272 చైతన్య నగర్, గంధంవారిగూడెం రోడ్, నల్గొండ పట్టణం మరియు జిల్లా వారు నా క్లయింట్ ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, నల్గొండ శాఖ వారిని షెడ్యూల్‌లో పేర్కొన్న ఇంటిని దాని యజమానురాలు శ్రీమతి బోదనం అంజలి భర్త బి.భీమార్జున రెడ్డి నివాసం ఫ్లాట్ నం.105, మారుతీ నగర్, సాగర్ రోడ్, నల్గొండ పట్టణం మరియు జిల్లా నుండి కొనుగోలు కొరకు రుణ మంజూరు కొరకు సంప్రదించడమైనది మరియు తేది 07.03.2024న అమ్మకపు ఒప్పందం ఆమెతో కుదుర్చుకున్నారు. నల్గొండ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ రోల్స్‌పై ఒరిజినల్ నమోదిత సేల్ డీడ్ గల డాక్యుమెంట్ నం.10307/2015 తేది:15.09.2015ను షెడ్యూల్‌లో పేర్కొన్న ఆస్తి కొరకు లింక్ డాక్యుమెంట్‌ను ప్రయాణంలో పోగొట్టుకున్నదని సదరు శ్రీమతి బోదనం అంజలి పేర్కొన్నది. అందువలన, షెడ్యూల్ ఆస్తిపై ఎవరైనా ఏదైనా అభ్యంతరం లేదా క్లెయిమ్/ఛార్జ్ కలిగి ఉన్నచో, వారి క్లెయిమ్‌కు మద్దతుగా ప్రామాణీకరించబడిన డాక్యుమెంట్లతో ఒక వారం లోపు దిగువ పేర్కొన్న కార్యాలయాన్ని సంప్రదించవచ్చును, లేనిచో నా క్లయింట్ రుణం మంజూరుకు కొనసాగుతారు.

షెడ్యూల్ ఆస్తి

నల్గొండ పట్టణం మరియు జిల్లా, నీలగిరి కాలనీ వద్ద గల ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 1448.82 చ.అ.లు, విస్తీర్ణం 231.00 చ.గలు = 193.13 చ.మీ.లు నివసిత ప్రాంతం లోపల బ్లాక్ నం.11, వార్డ్ నం.4, ప్లాట్ నం.31 పై నిర్మించిన సగం పూర్తయిన ఇల్లు మరియు దాని సరిహద్దులు ఉత్తరం: ప్లాట్ నం.30, దక్షిణం: ప్లాట్ నం.32, తూర్పు: ప్లాట్ నం.34, పశ్చిమం: 30 అడుగుల వెడల్పు రోడ్డు.

మేరెడ్డి నర్సింహారెడ్డి, న్యాయవాది,
నివాసం ఇ.నం. 4-10-750/1, సిద్దార్థ కాలనీ, దేవరకొండ పట్టణం,
నల్గొండ జిల్లా మొబైల్ నం.9440335130.